31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం 04 జులై 2026 పేజీలు : 8

## అంజన్నను దర్శించుకున్న టిపిసిసి చీఫ్



.చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 3 : జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శాలువాతో మహేష్ కుమార్ గౌడ్ను సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యావత్ తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆరాధించే కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని తాను ఎన్నోసార్లు దర్శించుకున్నానని తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను 2




## కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు
# గడువులోగా పూర్తి చేయాలి

- పూర్తయిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలి
- కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలి
- అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పనిచేయాలి
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వాయిదా వేయొద్దు
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్





.చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 3 : అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్, 15వ ఆర్థిక సంఘం, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం శ్రీ, పీఎం కుసుమ్, జాతీయ రహదారులు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ రాజ గౌడ్ లతో కలిసి నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని సంబంధిత శాఖ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ అమృత్ 2.0 కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులను క్షేత్ర స్థాయిలో మరింత వేగవంతం చేయాలని సూచించారు. గత దిశా సమావేశంలో పెండింగ్ పనులు జూన్-2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో పూర్తికాలేదన్నారు. ఇకపై ప్రతి సమావేశంలో ప్రాజెక్టు వారీగా భౌతిక, ఆర్థిక పురోగతి, వ్యయ వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను ఇకపై మరింత కాలం పొడిగించేందుకు అవకాశం ఉండదన్నారు. పనులు చేపడుతున్న ఏజెన్సీలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏజెన్సీలకు వెంటనే నోటీసులు జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్, యూ.ఐ.డి.ఎఫ్.15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోకూడదన్నారు. కాంట్రాక్టర్లపై అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని, గడువులోగా పనులు పూర్తి కాకపోతే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కేంద్ర నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని, తద్వారా జిల్లా అభివృద్ధి దెబ్బతింటుందని అన్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పనులు పూర్తయినప్పటికీ రాజకీయ కారణాలతో బిల్లులు పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంటూ, పూర్తయిన పనులకు రాజకీయ ప్రమేయం లేకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనవసర ఒత్తిళ్లు తీసుకువచ్చే వారిని చట్టబద్ధమైన విధానాల గురించి స్పష్టంగా అవగాహన కల్పించాలని, ప్రతి నిర్ణయంలో ప్రజా ప్రయోజనమే ప్రధానంగా ఉండాలని అన్నారు. అభివృద్ధి పనులప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఏ ప్రజాప్రతి నిధి లేదా వ్యక్తి కోసం 2




### ఎల్ఆర్ఎస్ రాయితీని
# సద్వినియోగం చేసుకోవాలి

- దరఖాస్తుదారులకు ఫోన్, ఎస్ఎంఎస్‌తో సమాచారం ఇవ్వాలి
- మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ, ఎంపీఓలతో సమీక్ష



.చురకలు ప్రతినిధి, సిరిసిల్ల, జూలై 03 : రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కింద కల్పించిన రాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్ఆర్ఎస్ 2

## హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన
# కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరు గ్యారంటీలు, తులం బంగారంపై సమాధానం చెప్పాలి
- ఇసుక క్వారీలతో రోడ్లు ధ్వంసం
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



.చురకలు విలేఖరి వీణవంక జూలై 03 : హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన 48 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. మూడు బడ్జెట్లు 2

## కేజీబీవీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి),జూలై 03 :** పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శు క్రవారం ప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు..ధర్మారం ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సులో 25 సీట్లు, జూలపల్లి బిపిసిలో 12 సీట్లు,ముత్తారం(మంథని) సీఈసీలో 10 సీట్లు, ఓదెల ఎంపీసీలో 14 సీట్లు,బిపీసీలో 14సీట్లు,పాలకుర్తిలో ఎమ్మెల్ టి 5 సీట్లు, బిపిసి 10 సీట్లు,రామగిరి కంప్యూటర్ సైన్స్ లో 15 సీట్లు, శ్రీరాంపూర్ సీఈసీలో 2 సీట్లు,ఎంపిహెచ్ డబ్ల్యు 2 సీట్లు, సుల్తానాబాద్ సీఈసీలో 6 సీట్లు అందుబాటులో ఉన్నాయని, కేజీబీవీల్లో విద్యార్థినులకు ఉచిత వసతి, భోజనం,పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన విద్య వంటి సదుపాయాల ఉంటాయని, పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు ఉన్నందున,అర్హులైన విద్యార్థినులు వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ప్రవేశం పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న టిపిసిసి చీఫ్



**మొదటి పేజీ తరువాయి...** విజయవంతంగా కొనసాగించేలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్ అంశాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నారని, త్వరలోనే మాస్టర్ ప్లాన్ అమలులోకి వచ్చి ఆలయ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, నరేందర్ రెడ్డిలతో పాటుగా ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, సూపరిండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ లు ఉన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ కమిటీ



**వేములవాడ, జూలై 3 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ల నేతృత్వంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆది శ్రీనివాస్ శాలువాలు కప్పి సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ పాత్రికేయుల సంక్షేమం, వృత్తి విలువల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ప్రెస్ భవనంలో వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులకు అవకాశం కల్పించాలని విప్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు...

**మొదటి పేజీ తరువాయి...** ఎదురుచూస్తూ వాయిదా వేయరాదని స్పష్టం చేశారు. అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పనులను సకాలంలో ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పీ.వీ. టీకాల కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని అన్నారు. 10 వేల మంది బాలికలకు టీకాలు వేయాలనే లక్ష్యం ఉండగా ఇప్పటివరకు 3,300 మందికి మాత్రమే టీకాలు అందినట్లు పేర్కొంటూ ప్రత్యేక కార్యాచరణతో లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. మంజూరైన అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఆర్మూర్--జగిత్యాల--నిజామాబాద్ నాలుగు లేన్ల జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశమున్నందున అప్పటిలోగా పెండింగ్‌లో ఉన్న సుమారు 1,200 ఎకరాల భూసేకరణ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల భూసేకరణ పరిహార చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేసి, సేకరించిన భూమిని వెంటనే సంబంధిత శాఖకు అప్పగించాలని సూచించారు. జాతీయ రహదారుల పై ప్రమాదకర ప్రాంతాల (డార్క్ స్పాట్స్) తొలగింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి శాఖ పనితీరు పేలవంగా, అసంతృప్తిగా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రోడ్లు-భవనాల శాఖ అధికారులు చురుకుగా సమన్వయం చేసి వెంటనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాలలో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు తప్పనిసరిగా 10 ఎకరాల భూమిని కేటాయించాలని సూచించారు. అంతకంటే తక్కువ విస్తీర్ణంలో కే.వి. స్కూల్ నిర్వహించడం ఇబ్బంది గా ఉంటుందని తెలిపారు. పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాలపై విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద జగిత్యాలలో రూ.38.60 కోట్లు, కోరుట్లలో రూ.41.50 కోట్లు, మెట్‌పల్లిలో రూ.19.40 కోట్లు, రాయకల్‌లో రూ.15.20 కోట్లు, ధర్మపురిలో రూ.23 కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, సుమారు 165 కిలోమీటర్ల పైప్‌లైన్, గృహ నీటి కనెక్షన్ల పనులు పురోగతిలో ఉన్నాయని, ప్రభుత్వం గడువును డిసెంబర్-2026 వరకు పొడిగించిందని, అప్పటిలోగా అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అమృత్ 2.0 కింద పట్టణ స్థానిక సంస్థల్లో రూ.18.80 కోట్ల వ్యయంతో ఆరు చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు, వాటిని జూన్-2027 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద జగిత్యాలలో రూ.20 లక్షలతో ఆస్పిరేషనల్ టాయిలెట్ బ్లాక్, కోరుట్లలో రూ.2.17 కోట్లతో టాయిలెట్ బ్లాక్, యంత్రాల కొనుగోలు, మెట్‌పల్లిలో రూ.3.30 కోట్లతో వివిధ పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నట్లు వివరించారు. యూ.ఐ.డీ.ఎఫ్. కింద జగిత్యాలకు రూ.6.25 కోట్లు, కోరుట్లకు రూ.18.70 కోట్లు, మెట్‌పల్లికి రూ.18.70 కోట్లు, రాయకల్‌కు రూ.91.30 లక్షలు, ధర్మపురికి రూ.72.40 లక్షల విలువైన అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు పూర్తయ్యాయని, మరో మూడు చివరి దశలో ఉండి ఆగస్టు-2026 నాటికి పూర్తవుతాయని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన 16 ఉపకేంద్రాల్లో 11 పూర్తయ్యాయని, ఐదు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఎన్.హెచ్.ఎం. కింద మంజూరైన 103 ఉపకేంద్రాల్లో 10 పూర్తికాగా, 33 నిర్మాణ దశలో ఉండగా, మరో 60 పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. జగిత్యాల--కరీంనగర్ మధ్య 58 కిలోమీటర్ల నాలుగు లేన్ల జాతీయ రహదారి-563 పనులు రూ.2,400 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.38.65 కోట్లతో 12 రోడ్డు పనులు, రూ.20.70 కోట్లతో ఐదు వంతెనల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పీఎం శ్రీ పథకం కింద 31 పనులు చేపట్టగా, 16 పూర్తయ్యాయని, 97 శాతం నిధులు వినియోగించామని వివరించారు. పీఎం కుసుమ్ పథకం కింద 22 మంది రైతులతో 24 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు) పూర్తయ్యాయని, ఈ పథకం ద్వారా రైతులు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా పోలీసు శాఖ అత్యంత కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా, దాడులు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని వివరించారు. దిశ కమిటీ సభ్యులు ఏ.భిక్యా నాయక్ , పాత రమేష్, వద్దేపల్లి శ్రీనివాస్, ఎర్ర లక్ష్మీ, డీఆర్‌డీఓ రఘువరన్, జిల్లా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు

# హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...** పూర్తయినా ఆరు గ్యారంటీల పరిస్థితిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత, తక్కువ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం ఎంత కీలకమో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.వీణవంక మండలంలో ఇసుక క్వారీల కారణంగా గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, మల్లారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, హిమ్మత్‌నగర్, కొండపాక, మామిడాల పల్లి, రెడ్డిపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మానేరు జలాశయం పక్కనే ఉన్నా స్థానికులకు పిడికెడు ఇసుక కూడా అందడం లేదని, ట్రాక్టర్ ఇసుక ధర రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు పెరిగిందన్నారు.టీజీఎండీసీ రోడ్డు టాక్స్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. అలాగే కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి 8 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని, రూ.30 కోట్లతో చేపట్టిన వీణవంక రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో రవి సుధాకర్,ఏఎంసి చైర్మన్ పుల్లూరి స్వప్న, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచులు దాసారపు సరోజన, అందే శ్రీమతి, మండల కుమార్,గజ్జెల మొగిలి,గాజుల శంకర్, శ్యాంసుందర్ రెడ్డి,మ్యాడ గోని తిరుపతి గౌడ్, రామిడి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్ గౌడ్,అనిల్ రెడ్డి,సిద్ధపల్లి మైపాల్ రెడ్డి,మర్రి స్వామి, యాసిన్ ,తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీని...

**మొదటి పేజీ తరువాయి...** దరఖాస్తులు, వాటి పురోగతి, రాయితీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్, మండల పంచాయతీ అధికారులతో శు క్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ -2020 కింద దరఖాస్తుదారులకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు లో 25 శాతం రాయితీ కల్పించిందని వెల్లడించారు. ఈ నెల 31వ తేదీ వరకు రాయితీ పొందేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఎల్ ఆర్ ఎస్ కింద జిల్లాలో మొత్తం 43,150 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. వీటిలో 5,708 దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి.. ప్రక్రియ పూర్తి చేసుకున్నారని తెలిపారు.3, 316 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు.6, 051 దరఖాస్తులు అధికారుల పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో 28,075 మంది దరఖాస్తులు రాయితీకి అర్హత సాధించి ఉన్నాయని, వాటికి నిర్ణిత ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని వివరించారు. దరఖాస్తుల స్క్రూటినీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ లు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకర ణకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మం డల పరిషత్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# యఫ్‌ఓసి నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**- మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (03) :** యఫ్ ఓ సి నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాలజిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని ములరాంపూర్ గ్రామంలో ఎరువుల విక్రయ దుకాణలను పరిశీలించారు.ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం విక్రయాలు చేయ్యలని,యూరియా విక్రయాలు తప్పనిసరిగా యూరియా బుకింగ్ ఇపిఓయస్ యాప్ ద్వారానే నిర్వహించాలని డీలర్‌కు ఆదేశించారు. యూరియా కోసం వచ్చే రైతులకు యాప్‌లో బుకింగ్ చేయడంలో పూర్తి సహకారం అందించాలని,ఎరువుల నిల్వలు, అమ్మకాల వివరాలను స్టాక్ రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయ్యాలన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు యఫ్‌ఓసి ప్రకారం తప్పని సరిగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే యఫ్‌ఓసి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసర మైతే ఎరువుల విక్రయ లైసెన్స్‌ను రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది,డీలర్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**- ఇబ్రహీంపట్నం తహాశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (03) :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహాశీల్దార్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మౌడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తహాసీల్దార్ వరప్రసాద్ మౌడల్‌ల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఎంపిడివో సిహెచ్ గణేష్ ఎర్దండి గ్రామంలో పాఠశాలలో,ఎంపిఓ రామకృష్ణ రాజు అమ్మకపెట్ పాఠశాల లలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి నిర్వహకులకు పలుసుచనలు చేశారు. మోడల్ స్కూల్లో హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్సీలో రాష్ట్ర పథకాల అనుసంధానానికి ఎంపీ అర్వింద్‌కు టీసీవిడిఎస్ఎస్ వినతి



**జగిత్యాల ప్రతినిధి, జులై 3 :** జగిత్యాల జిల్లా దిశ సమావేశానికి శుక్రవారం విచ్చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ టీసీవీడీఎస్ఎస్ జగిత్యాల జిల్లా సభ్యులు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎస్సీ -డిజిటల్ సేవా పోర్టల్‌లో అనుసంధానం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకు పైగా సీఎస్సీ కేంద్రాల ద్వారా కేంద్ర పథకాలను అందిస్తున్నామని, రాష్ట్ర పథకాలు మాత్రం 11 ఏళ్లుగా సీఎస్సీ లో లేవని వివరించారు. ఒకే వేదికపై అన్ని సేవలు అందుబాటులోకి తెస్తే గ్రామీణ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఎల్‌ఈ నిర్వాహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

### కాలువల శుభ్రతతో

## సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యం



**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :** కాలువల శుభ్రతతో సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ముందస్తు చర్యలు చేపడుతూ జగిత్యాల పట్టణంలోని చింతకుంట బ్యాక్ వాటర్ కెనాల్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన పూడికను జెసిబి సహాయంతో తొలగించే పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు సాఫీగా ప్రవహించేలా కాలువలను శుభ్రపరచడం ద్వారా నీటి నిల్వలు, దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించవచ్చన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు దుమాల రాజ్‌కుమార్,అల్లాల సరిత రమేష్‌రావు, కమలుద్దీన్,కూతురు శేఖర్, కూతురు రాజేష్, క్యాదాసు నవీన్, ఏఈ అశోక్ రాజ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో లింబద్రికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ సినియర్ ఆర్ యం పి,పియం,పి వైద్యులు పెంట లింబద్రి ని శుక్రవారం మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్పుల శ్రీనివాస్ రావు,లయన్స్ క్లబ్ సభ్యులు నగునూరి గంగాధర్ లు శాలువతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో మాలేపు శంకర్,గుమ్మల నరేష్, నాంపల్లి వెంకటాద్రి,పోన్నం గణేష్, దోనికెన శ్రీనివాస్, సున్నం రాకేశ్,సెరిసెల మహేష్, అరె రాకేష్,మెగిలి శ్రీకాంత్,పుప్పాల రాజేష్, ల్యాబ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు కాశిరెడ్డి వారి కళ్యాణ కానుక అందజేత



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (03) :** ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, తమ గ్రామ పుట్టింటి ఆడబిడ్డకు గ్రామ సర్పంచ్ గా కళ్యాణ కానుకగా రూపాయలు 5016 అందించాలనే ఆలోచనతో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మకపెట్ సర్పంచ్ ,ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి నూతన పథకం ను స్వయంగా ప్రవేశ పెట్టాడు.ప్రస్తుతం 9వ కళ్యాణ కానుక గ్రామానికి చెందిన రెడ్డవేన రమేష్-అమృతల కుమార్తె రమ్య -నవీన్‌ల వివాహం జరగగా దంపతులకు లకు కాశీరెడ్డి వారి కళ్యాణ కనుక రుపాయలు 5016 లను అందచేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు అలాల శంకర్ రావు,అలాల సత్యనారాయణ, రెబ్బస్ హరీష్ యాదవ్, మారుపాక మనోహర్,ఎలాల తిరుపతి రెడ్డి,లవంగ చిన్ననర్సయ్య,పాపన్నా రాజన్న ,లవంగ నర్సయ్య,సార్ల భుమరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లలితమాత ఆలయంలో కుంకుమ పూజలు



**జగిత్యాల ప్రతినిధి,జులై 3 :** పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు మాణిద్వీప వర్ణన, లలితసహస్ర నామ పారాయణం భక్తి శ్రద్ధలతో చేశారు. నంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు.లలితా అమ్మవారి మరకత శ్రీ చక్రానికి చెల్లం స్వరూప ప్రత్యేక పూజలు చేసి కుంకుమ అర్చన చేయగా అర్చకులు నక్షత్ర హారతి సమర్పించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో సులోచన,అర్చన,కళ్యాణి,వనజ,లక్ష్మి, లావణ్య,మంజుల, సత్తయ్య,మహేందర్, రాజేశం,గంగాధర్,రవీందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తిలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో(బండమిదిబడి)లో ప్రీ ప్రైమరీ తరగతులను సర్పంచ్ తరి రామనుజం, ప్రధానోపాధ్యాయులు గంగమణి,ఎస్ ఎం సి చైర్మన్ మగ్గిడి భవాని ప్రారంభించారు.అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వాదాలు అందించారు. ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని,ప్రి ప్రెమరి తో పాఠశాల లో విద్యర్థుల సంఖ్య మరింత గా పెరుగుతోందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమాజీ సంయుక్త కార్యదర్శి పెంట లింబద్రి, నాయకులు నాంపల్లి వెంకటాద్రి,బుర్రి ముత్యం, ఉపాధ్యాయురాలు హర్షశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దరఖాస్తుతో బహుళ విద్యుత్ కనెక్షన్లు

**-టీజీఎన్‌పీడీసీఎల్ కొత్త బల్క్ రిజిస్ట్రేషన్ సౌకర్యం**
**-జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జూలై 3 :** విద్యుత్ వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాల కోసం బల్క్/మల్టిపుల్ అప్లికేషన్స్ రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ విధానం ద్వారా ఒకే భవనంలో అవసరమైన అన్ని విద్యుత్ కనెక్షన్ల కోసం విడివిడిగా దరఖాస్తు చేసుకోకుండా అన్ని కనెక్షన్లను ఒకేసారి నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. దీంతో బిల్డర్లు, డెవలపర్లు, భవన యజమానులు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు తక్కువ సమయంలో సులభంగా విద్యుత్ కనెక్షన్లు పొందవచ్చన్నారు. అపార్ట్‌మెంట్ బిల్డర్లు, డెవలపర్లు, అపార్ట్‌మెంట్ యజమానులు, బహుళ అంతస్తుల భవనాల యజమానులు, వాణిజ్య సముదాయాల డెవలపర్లు అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన బహుళ తక్కువ పీడన వర్గం-1, 2 కనెక్షన్లకు ఈ విధానం వర్తిస్తుంది. మొత్తం ఒప్పంద భారం ఆధారంగా చార్జీలు నిర్ణయిస్తారు. 20 కిలోవాట్ల వరకు అభివృద్ధి చార్జీలు, సేవా మార్గం చార్జీలు వర్తిస్తాయి. 20 కిలోవాట్లకు పైగా కేవలం సేవా మార్గం చార్జీలు మాత్రమే. ఒక కిలోమీటర్ లోపు విద్యుదీకరణ ఉన్న నెట్వర్క్ నుండి పైకప్పు మార్గం విద్యుత్ తీగలకు మాత్రమే వర్తిస్తుంది. అవసరమైన విద్యుత్ పరికరాన్ని విద్యుత్ సంస్థ వినియోగదారుడికి ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా ఏర్పాటు చేస్తుంది. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి నియంత్రణ-01 ఆఫ్ 2026 ప్రకారం ఏకరీతి, పారదర్శక చార్జీలు అమల్లో ఉంటాయి. బల్క్ దరఖాస్తు నమోదు సమయంలోనే సేవా మార్గం చార్జీలను పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని, దీంతో కనెక్షన్ల మంజూరు మరింత వేగంగా పూర్తవుతుందన్నారు. వినియోగదారులు టీజీఎన్‌పీడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా బల్క్ దరఖాస్తు నమోదు చేసుకోవాలని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కోరారని, మరిన్ని వివరాలకు 1912 లేదా 1800-425-0028 ఉచిత ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కర్కశ కొడుకు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 3 :** ఎండపల్లి మండలం  కొత్త పేట  గ్రామానికి చెందిన గంగధరి లక్ష్మి ( 85)అనే వృద్ధురాలిని తన కన్న కొడుకు రాజేశం ఇంట్లోంచి గెంటి వేశాడని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్‌ను ఆశ్రయించింది. ఈ మేరకు ఆ వృద్ధతల్లి సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్  అధికారిణి కోట వసంత కు ఫిర్యాదు చేయగా తల్లి దండ్రుల రక్షణ పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు.అనంతరం అ వృద్ధ తల్లి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విలేకరులకు తన గోడు వినిపిస్తూ రోదించారు.తన 5వ కొడుకు రాజేశం నేను స్వయంగా నిర్మించుకున్న ఇంట్లోంచి బలవంతంగా వెళ్ల గొట్టాడని, నా పోషణ కూడా చూసుకోకుండా  నా పేరిట ఉన్న పట్టాభూములను తన పేరిట పట్టా చేయాలని హింసిస్తు న్నాడని,నేను దత్తత ఇచ్చిన కొడుకు సురేందర్, కూతురు ప్రమీల నా గోస చూసి ఆశ్రయమిస్తే నన్ను సంరక్షణ చేయవద్దని వారిని బెదిరిస్తున్నాడని, నన్ను ఇంట్లోంచి కొట్టి వెళ్ల గొట్టిన కొడుకు రాజేశంను నా ఇంటి నుంచి వెళ్ల గొట్టి నన్ను నా ఇంటిలో ఉంచాలని,నా ముగ్గురు కొడుకులైన ప్రతాప్,రవీందర్, రాజేశంలు నాకు పోషణ ఖర్చుల కింద ఒక్కొక్కరి నుంచి నెలకు రూ. 5 వేలు చొప్పున నా బ్యాంకు ఖాతాలో జమ చేయించాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్, వారి బృందం  సహకారంతో ఆర్డీవో కు ఫిర్యాదు చేశానని, తనను ఇంటిలో నుంచి వెళ్ళగొట్టిన కొడుకు రాజేశంపై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశానని  ఆ వృద్ధురాలు ఏడుస్తూ తెలిపింది. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, వృద్ధురాలి కూతురు ప్రమీల, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చోరీ కేసును 24 గంటల్లో ఛేదించిన ధర్మపురి పోలీసులు

**-చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనం పూర్తి స్వాధీనం**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 3 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును ధర్మపురి పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్టు చేసి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలు ఒక ద్విచక్ర వాహనం రికవరీ చేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మపురి ఎస్ఐ గురుక మహేష్ వివరాలు వెల్లడించారు. ధర్మపురి పట్టణానికి చెందిన  లత తన నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 2 తులాల బంగారు ఆభరణాలు, 14 తులాల వెండి ఆభరణాలు అపహరించినట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని జగిత్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అశోక్ కుమార్ ఆదేశాలు,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో, ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.రాంనర్సింహారెడ్డి నేతృత్వంలో,ధర్మపురి పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సమాచారాన్ని సేకరించి కేసును 24గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి చోరీకి గురైన 2తులాల బంగారు ఆభరణాలు,14 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే,నిందితుడు గతంలో చేసిన ద్విచక్ర వాహన చోరీ కేసును కూడా వెలికితీసి,ఆ వాహనాన్ని సైతం రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.కేసు త్వరగా చేధించిన సందర్భంగాఎస్పీ అశోక్‌కుమార్,డీఎస్పీ పురుషోత్తం రెడ్డిలు ధర్మపురి సీఐ ఎ. రాంనర్సింహా రెడ్డి,ఎస్ఐ జి.మహేష్ మరియు ధర్మపురి పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు.ప్రజలు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచాల ని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిం చాలని ఎస్ఐ మహేశ్ సూచించారు.




## టిపిసిసి చీఫ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 3 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించగా, ఆయనకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్యలు మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన జూట్ బ్యాగులను వినియోగించాలి



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 3 :** పర్యావరణహితమైన జూట్ బ్యాగులను ప్రజలు వినియోగించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శుక్రవారం ప్రపంచ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 200 జూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగుల వంటి ప్రత్యామ్నాయాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్ రెడ్డి,కటకం కళ్యాణ్,బొమ్మ కంటి నవీన్,ఆడెపు రాం ప్రసాద్,గోపాల్,వాసం రాజేందర్,పులి రమేష్, సత్యనారాయణ ,అశోక్ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,యువకులు అనుమండ్ల తేజ,సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకష్టహర చతుర్థి పూజలు





**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 3 :** ధర్మపురి క్షేత్రంలో శుక్రవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అనుభంద దేవాలయం అయిన శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్‌లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ అర్చకులు  విశ్వనాథ శర్మ,ద్యావళ్ల సాయికుమార్,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్,రాజగోపాల్, స్థానిక వేదపండితులు మదు రామశర్మ,భక్తులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఇంటిని సందర్శించాలి

## -టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిళ్ళ శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 3 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ,బిఎల్ఏలు,సూపర్వైజర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని టిపి సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు.మంథని పట్టణంలో శుక్రవారం ముత్తారం మండలం,మంథని మండలం, మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ,సూపర్వైజర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మార్గనిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని,అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. అవసరమైన ఫారాలు సక్రమంగా నింపించి,ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా బిఎల్ఏ లు, సూపర్వైజర్ల బాధ్యతేనని పేర్కొన్న ఆయన, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. అనంతరం సూపర్వైజర్ల సందేహాలను నివృత్తి చేసి, ప్రక్రియ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక,ఎల్లంకి వంశీ, జంబోజు శ్రీమతి సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతురావు, పేరవేణి లింగయ్య యాదవ్,బండ కిషోర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మెతుకు పెంటప్ప సేవలు మరువలేనివి

## -రాష్ట్ర రాజకీయ వ్యవహార కమిటీ చైర్మన్ వాసాల రమేష్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 03 :** పద్మశాలి జిల్లా చేనేత సహకార సంఘం వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధుడు మెతుకు పెంటప్ప పద్మశాలి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్ అన్నారు. కరీంనగర్ లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం నివాస ప్రాంగణంలో మెతుకు పెంటప్ప వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసాల రమేష్ హాజరై మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం జిల్లాలో మొట్టమొదటిసారిగా చేనేత కార్మికుల ఉపాధి కోసం చేనేత సహకార సంఘాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు. కరీంనగర్ లోని నిరుపేద పద్మశాలి కుటుంబాల కోసం పద్మనగర్, మార్కండేయ కాలనీ ఏర్పాటు చేసినారన్నారు. పద్మశాలి కుటుంబాల పేద విద్యార్థులు విద్య అభ్యసించేందుకుగాను కరీంనగర్లో పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ లో కీలకపాత్ర పోషించాడని అన్నారు. చేనేత కార్మికుల నివేషణ స్థలాల కోసం కృషి చేస్తాడని కొనియాడారు వీరి ఆశయ సాధన కోసం పద్మశాలీలందరం ఐక్యతతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ఉపాధ్యక్షులు స్వర్గం నర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వోడ్నాల రవీందర్ ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా నాయకులు వేముల చంద్రశేఖర్, మెతుకు వంశీకృష్ణ, మెతుకు కృష్ణ చైతన్య, మెతుకు రఘువీర్, మెతుకు హరీష్ రాగ్, మెతుకు రిషి, గర్దాస్ సతీష్, అరకాల నాగేందర్ తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి : కూన



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 03 :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు నమోదు కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్య నారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులు, ఇళ్లు మారిన వారు, ఇంకా ఓటరు జాబితాలో పేరు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులు,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించా లన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాల్సినబాధ్యత మనందరిపైఉందనిఆయన పేర్కొన్నారు.

**బీజేపీ కుట్రలను భగ్నం చేయాలి : కవ్వంపల్లి మానకొండూర్ ఎమ్మెల్యే,**

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల తొలగింపుతో అధికారంలోకి ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. తమకు వ్యతిరేవర్గానికి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నదే కుట్రలో భాగమని ఆయన పేర్కొన్నారు. బీజేపీయేత రాష్ట్రాల్లో అధికారాన్ని పగ్గాలు చేపట్టాలనే ఉద్దేశంతోనే సర్ ప్రక్రియను చేపట్టిందని ఆయన ఆరోపించారు. అర్హులవారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో కె.ప్రవీణ్, తహశీల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెట్టి రాజు, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ గుగ్గిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,చెన్నారెడ్డి, రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునగ చెట్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 3 :** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీ నుండి మంథని జేఎన్టీయూ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగిలి కృష్ణారెడ్డికి 50 మునగ చెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీ నుండి ఎవరైనా మొక్కలు కావలసిన వాళ్లు తీసుకెళ్లి నాటుకొని కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కెసెట్టి మధుకర్ మంథని జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగళి కృష్ణారెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు చిదురాల దామోదర్ రెడ్డి జేఎన్టీయూ సిబ్బంది రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసికి మాతృవియోగం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 03 :** ఎల్లారెడ్డిపేట మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీటీ లక్ష్మణ్‌రావుతల్లి రత్న మాలమ్మ (84) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం వేకువ జామున తుది శ్వాస విడిచింది.ఆమెకు ఇద్దరు కొడుకులు చీటీ రామారావు,చీటీ లక్ష్మణరావు ఉన్నారు.వారి తల్లి అనారోగ్యానికి గురై క్యాన్సర్ నిర్ధారణ కావడంతో హైదరాబాదులోని ఒమేగా ఆసుపత్రిలో గత 8సంవత్సరాల నుండి చికిత్సను అందించారు.మూడుసార్లు సర్జరీలు చేయించి ప్రత్యేక వైద్యం అందించారు.వారి తల్లిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు.చివరి నిమిషం వరకు హాస్పిటల్‌లో ప్రత్యేక ట్రీట్మెంట్ చేయించినప్పటికీ ఆమె కోలుకోలేదు.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.దీంతో హరిదాస్‌నగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.తల్లి మరణం తట్టుకోలేకపోయిన చీటీ రామారావు చీటీ లక్ష్మణ్‌రావు ఆమే కోడళ్ళు శోక సముద్రమయ్యారు వారిని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఓదార్చారు.ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు అధికారులు ఆమె భౌతిక గాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రగాఢ సంతాపం ప్రకటించారు.ఆమే బౌతికదేహాన్ని గ్రామంలోని స్మశాన వాటికకు బారీ ఊరేగింపుగా తీసుకవెళ్ళి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా చెన్నబోయిన రవి నియామకం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 03 :** మానకొండూర్ నియోజకవర్గ ఆత్మ (వ్యవసాయ సాంకేతికత నిర్వహణ సంస్థ) కమిటీ చైర్మన్‌గా చెన్నబోయిన రవి నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రాన్ని రవికి అందజేశారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన చెన్న బోయిన రవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేస్తున్నారు. అలాగే ప్రజా, రైతాంగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ఆత్మ (వ్యవసాయ సాంకేతికత నిర్వహణ సంస్థ) కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.ఈ ప్రక్రియలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఆత్మ కమిటీ,ప్రతి జిల్లాకు ఒక జిల్లా స్థాయి ఆత్మ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఆత్మకమిటీలను ప్రకటించిన ప్రభుత్వం,తాజాగా మానకొండూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా చెన్నబోయిన రవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమితులైన చెన్నబోయిన రవిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందిస్తూ, రైతుల అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి : ఎంపీ గోడం నగేశ్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 03 :** జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంఎంపీ గోడంనగేశ్ అధ్యక్షతన నిర్వహించగా,జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గత ఏడాది కాలంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు,పెండింగ్ పనులు, భౌతిక,ఆర్థిక పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు, ఈజీఎస్, మెటీరియల్ వర్క్స్, 'ఏరువాక-మనఊరు మన చేను' కార్యక్రమం,బ్యాంకు లింకేజీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వ్యవసాయ శాఖ ద్వారా పీఎంకేఎస్‌వై అమలు,యూరియా నిల్వలు, విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాలు, వైద్య




ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్, విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్, పీఎం శ్రీ, మధ్యాహ్న భోజన పథకం,మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్, ఉద్యానవన,అటవీ,గిరిజన సంక్షేమ, క్రీడలు,పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, నేషనల్ హైవే,లీడ్ బ్యాంక్ తదితర శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రతి శాఖ పనితీరును విడివిడిగా సమీక్షించి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలని,అభివృద్ధి పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ కింద అర్హులైన ప్రతి జాబ్‌కార్డు దారుకు ఉపాధి కల్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసు కోవాలని,అంగన్‌వాడీ భవనాల నిర్మా ణాలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని,రేషన్ బియ్యం పారదర్శకం గా పంపిణీ చేయాలని తెలిపారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,ఉపాధి హామీ పనుల్లో సమాన పనిదినాలు,సమాన వేతనం అమలు చేయాలని,అనుమతులు లభించిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని,రైతులకు యూరియా యాప్ వినియోగంపై క్షేత్రస్థాయిలో సహాయం అందించాలని పేర్కొన్నారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నచోట పరిష్కారం చూపాలని,నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ముథోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ,భైంసా సమీప జాతీయ రహదారిపై ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని,బాసర వంతెనను ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకం గా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో రెవెన్యూ మ్యాప్‌లు లేని 14గ్రామాల్లో సర్వేలు,70గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. శాఖల వారీగా అధికారులు తమ పురోగతిని వివరించారు.జిల్లాలో 1.74లక్షల జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు,ఇందిరమ్మ ఇండ్ల కింద 2,136 గృహాలు పూర్తిచేసి రూ.146 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ.17.74కోట్లు వ్యయం చేసినట్లు,20 పీఎం శ్రీ పాఠశాలలకు రూ.1.34 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.జిల్లాలో 2.49 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు, 41,950 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు.పీఎం కిసాన్ పథకం కింద 53వేల మంది రైతులకు రూ.32కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌వో రాథోడ్ రమేష్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్‌ని కలిసిన తిమ్మాపూర్ బీజేపీ నేతలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్, జూలై 3 :** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ (మహాత్మానగర్)లోని మహిళా శిశు వికాస కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. లోగోడ సి ఎస్ ఆర్ నిధులతో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలను అందించిన సందర్భంగా మహిళా వికాస కేంద్రం యంత్రాంగం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన



ఉచిత కుట్టు మిషన్లను శుక్రవారం రోజున మహిళ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, బూట్ల శ్రీనివాస్, మవురుపు సంపత్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణాచారి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఓదెలు, దురిశెట్టి రమేష్, సుగుణాకర్, భూమ్ రెడ్డి, బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, ప్రేమ్ చంద్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన సింగరేణి అధికారుల దీక్షలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి) జూలై 3 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీబిజీఎం ఆఫీస్ అర్జీ-3 & ఏపీఏబి ఏరియాలో ఐదవ రోజుకు చేరాయి.ఇందులో దీక్షలో పాల్గొంటున్న వారు దూప్ సింగ్, ఏరియా ఇంజినీర్,ఏపీఏ పీకల వెంకట్రావు,(ఈ&యం),132 ఎస్.ఎస్ గుగ్లోత్.లచ్చు,డిప్యూటీ మేనేజర్,ఓసిప ఆల్పుల మల్లిఖార్జున్,డిప్యూటీ సూపరింటిండెంట్ ఇంజినీర్(ఈఅయం), ఓసిపి-2.పాగల్ల కోటేశ్వరరావు సీని యర్ సర్వే ఆఫీసర్, ఏపీఏ జీ.అశోక్ కుమార్,సూపరింటిండెంట్ ఇంజినీర్ (మైనింగ్),ఓ.సి.ఏం-1కోట రమేష్, డిప్యూటీ,మేనేజర్,సూపరింటిండెంట్ ఇంజినీర్ (మైనింగ్),ఓ.సి.ఏం-1గంజి సత్యార్థ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఓ.సి.ఏం -1 ఆడే మధు.వెల్ఫేర్ ఆఫీసర్ ఏ.ఎల్. పిబొల్లం.సురేష్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎల్.పి పోతరాజు.మహేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎల్.పి.



ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొలిపాక నాగేశ్వర్ రావు,జిఎం ఏపీఏ, ఆత్మూరి విజయ భాస్కర్ ఏరియా ఇంజినీర్ అర్జీ3,ఇతర ఉన్నతాధికారులు, అధికారుల నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులుకు దీక్షా మాలలు వేసి ఈ రోజు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

## బాసరలో రేపటి నుంచే బాలాలయం దర్శనాలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై 03 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభం కానున్నాయి.దీంతో శనివారం నుంచి భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాలాలయంలోనే అమ్మవారి దర్శనం కల్పించనున్నారు. ఫలితంగా ఎన్నో ఏళ్లుగా ఉన్న పాత ఆలయంలో అమ్మవారి దర్శనానికి రేపటితో ముగింపు పడింది ఈ నేపథ్యంలో,పాత ఆలయంలోని అమ్మవారి రూపాన్ని చివరిసారిగా దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.

## మూడు విండోలకు కొత్త పాలకవర్గాలు

**-నియామకపు ఉత్తర్వులు జారీ**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 03 :** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని మానకొండూర్, తాడికల్, మెట్ పల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు నూతనంగా చైర్మన్లు నియామకయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఉత్వర్వులు జారీ చేశారు.

**మానకొండూర్ "విండో" చైర్మన్ నాగిశెట్టి రాజయ్య**

మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ గా కొండపలకల గ్రామానికి చెందిన నాగిశెట్టి రాజయ్య, డైరెక్టర్లుగా ఏనుగుల చొక్కారెడ్డి(సదాశివపల్లి), కత్తెర్ల రాజు (అన్నారం), మంగురపు నర్సవ్వ(అన్నారం), గోని తిరుపతిగౌడ్ (చెంజర్ల), గాలి మొగిలి(చెంజర్ల), కొట్టె అంజిరెడ్డి (ఈదుల గట్టెపల్లి), ఎం.రామకృష్ణ (గంగిపల్లి), దూలం దేవేంద్ర (కొండపలకల), కొలిపాక మొగిలి(కొండపలకల), బుర్ర శ్రీకాంత్ (మద్దికుంట), కుర్ర వెంకటస్వామి (మానకొండూర్), ఏగోళపు శ్రీనివాస్ గౌడ్(ముంజంపల్లి) నియామకయ్యారు.

**తాడికల్ "విండో" చైర్మన్ గా కీసర సంపత్**

శంకరపట్నం మండలం తాడికల్ సింగిల్ విండో చైర్మన్ తాడికల్ గ్రామానికి చెందిన కీసర సంపత్, డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య(కేశవపట్నం), తుమ్మేటి కొండల్ రెడ్డి (అంబాలపూర్), గీట్ల గోపాల్ రెడ్డి( ఇప్పలపల్లి), సంబు తిరుపతి(కరీంపేట్), గాజుల లస్మవ్వ(కేశవపట్నం), సుద్దాల రాజేందర్ (ముత్తారం), జనగాం రాజయ్య(తాడికల్), తిరుపతి సమ్మయ్య(తాడికల్), పింగళి జయలక్ష్మి(తాడికల్), తాళ్లపల్లి కొమురయ్య(వన్నారం), ఓదెల రాజయ్య (ఎరడపల్లి), కలకుంట్ల సత్యనారాయణ రావు (ఎరపడపల్లి) నియామకయ్యారు.

**మెట్‌పల్లి "విండో" చైర్మన్‌గా గాజుల మహేష్**

మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ గా మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల మహేశ్, డైరెక్టర్లుగా పొన్నోజు సదానందం(మెట్ పల్లి), నాంపెల్లి శ్రీనివాస్ (ఆముదాలపల్లి), పెద్ది ముత్తారెడ్డి (ఆముదాలపల్లి), వంగల కృష్ణారెడ్డి (కన్నాపూర్), కాల్వ మహేందర్ రెడ్డి (కన్నాపూర్), ఉప్పుగళ్ల రాజిరెడ్డి (కొత్తగట్టు), అంబాల కోటి (కొత్తగట్టు), గాజుల నిర్మల( లింగాపూర్), బొల్లిపల్లి శ్రీనివాస్ (లింగాపూర్), అంగిడి సారయ్య( మెట్పల్లి), బొమ్మెన గట్టయ్య (మెట్పల్లి), దుబ్బాల సమ్మక్క ( మొలంగూర్) నియామకయ్యారు.

**విండోల పరపతి పెంచేలా కృషి చేయండి : ఎమ్మెల్యే కవ్వంపల్లి**

ప్రాథమిక సహకార పరపతి సంఘాల పరపతి పెంచడంతోపాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కొత్త పాలకవర్గాలు సమిష్టిగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.నూతనంగా సింగిల్ విండో చైర్మన్లు నియామకమైన నాగిశెట్టి రాజయ్య,కీసర సంపత్,గాజుల మహేష్‌తోపాటు డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు.పాలకవర్గాల పదవీకాలం విజయవంతంగా సాగి,రైతు సంక్షేమం, సహకార రంగ అభివృద్ధికి విశేష సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## టిపిసిసి చీఫ్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 3 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శు క్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించగా, ఆయనను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు చైర్ పర్సన్ మొక్కను అందించి శాలువాతో సన్మానించారు.

# ఏఎస్ఐ, కానిస్టేబుళ్లకు డీజీపీ ప్రశంసలు

**-నగదు రివార్డు ప్రకటన**





**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూలై 3 :** విధి నిర్వహణలో అప్రమత్తత , వేగవంతమైన స్పందనతో ఓ మహిళ ప్రాణాలను కాపాడిన మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన ఏఎస్ఐ అన్వర్ బేగ్, కానిస్టేబుల్ ప్రసాద్ సేవలను రాష్ట్ర పోలీసు శాఖ అత్యున్నత స్థాయిలో గుర్తించింది. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇద్దరు పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ నగదు రివార్డు ను ప్రకటించారు. పోలీసు సిబ్బంది చూపిన సమయస్ఫూర్తి, మానవీయ దృక్పథం,విధి పట్ల నిబద్ధతను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల అత్యు న్నత బాధ్యత అని పేర్కొంటూ,అత్యవసర పరిస్థితుల్లో ఇలాంటి వేగవంత మైన స్పందన ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. 2026 జూన్ 18న మెట్పల్లి పట్టణంలోని బీడీ కాలనీకి చెందిన దంపతుల మధ్య కుటుంబ కలహాలు చోటు చేసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గుర్రైన మహిళ ఎస్ఆర్ఎస్పి కాలువ వద్దకు వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ విషయమై డయల్-112 ద్వారా సమాచారం అందిన వెంటనే మెట్పల్లి పోలీసులు అత్యంత వేగంగా స్పందించారు. సమాచి అందుకున్న కేవలం 15 నిమిషాల్లోనే ఏఎస్ఐ అన్వర్ బేగ్,కానిస్టేబుల్ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమర్థంగా అంచనా వేసి,చాకచక్యంగా వ్యవహరించి మహిళను ఆత్మహత్యా యత్నం నుంచి రక్షించారు. అనంతరం ఆమెను సురక్షితంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.

# “సర్”లో ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 3 :** ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ఎస్ఐఆర్) లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని,కాపాడుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బిఎల్ఓ,బిఎల్ఏలను సంప్రదించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని 14,17 వార్డులలో సర్ పై ఇంటి ఇంటికి తిరుగుతూ సవరణ ప్రక్రియ గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్, వెస్ట్ బెంగాల్ లో జరిగిన విధంగా ఇక్కడ కూడా నిజమైన ఓటర్లను తొలగించ కుండా జాగ్రత్త వహించాలని కోరారు. ప్రతి ఒక్కరు ఈ సవరణ ప్రక్రియ కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికి వార్డ్ కో ఆర్డినేటర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్లకి అవగాహన కల్పించాలని సూచించారు.

**కావాలనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కళ్ళ ముందు ప్రజలకు కనిపిస్తున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి స్వయంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెళ్ళి రిబ్బన్ కట్ చేస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పనితీరు అని కాంగ్రెస్ నేత ప్రణవ్ అన్నారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం,ఉచిత బస్, రుణమాఫీ, రైతు భరోసా,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళా సాధికారతకు భరోసా ఇస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇచ్చామని,అంతే కాకుండా వైద్య విషయంలో ముందుండాలని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కోసం 30 లక్షలు,డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించామని, ఇల్లందుకుంటలో నూతన రెవెన్యూ భవనం మంజూరు చేయించామని అన్నారు. రెండున్నర ఏళ్లు ఎమ్మెల్సీ, విప్‌గా ఉన్న కౌశిక్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఇవి ఎందుకు చేయలేదని అన్నారు. ఇప్పుడి స్తున్న కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నవే అని అన్నారు. ఈ కార్యక్రమం లో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్ హుజురాబాద్‌కో ఆర్డినేటర్ , పట్టణ, మండల అధ్యక్షులు, వార్డ్ కో ఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విస్తృత పర్యటన

**-విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రత్యేక చర్యలు**
**-పలు అభివృద్ధి పనుల ప్రారంభం**
**-క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 03 :** సిరిసిల్ల సర్కిల్ పరిధిలో గత ఏప్రిల్ 1,2026 నుండి ఇప్పటి వరకు చేపట్టిన విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్నాటి వరుణ్ రెడ్డి వివరించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలో విద్యుత్ రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను పరిశీలించి,వాటిని ప్రారంభించడంతో పాటు అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 13కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు మంజూరు చేయగా, అందులో 2 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా భవిష్యత్తులో లోడ్ పంపిణీ సులభతరం కావడంతో పాటు, విద్యుత్ సరఫరాలో నాణ్యత పెరుగు తుందని పేర్కొన్నారు. అలాగే, విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు, ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు జిల్లాకు 19 బంచ్డ్ బ్రేకర్లు మంజూరు చేయగా, వాటిలో 15 ఇప్పటికే పూర్తిచేసి సేవ ల్లోకి తీసుకువచ్చినట్లు సీఎండీ వివరించారు. మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ, రైతులకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలతో కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల భద్రత, నిలకడైన సరఫరా కోసం మధ్యస్థంభాలు (మిడిల్ పోల్స్) అధిక సంఖ్యలో ఏర్పాటు చేయడం, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు పెద్ద ఎత్తున పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దీని వల్ల లైన్ల స్థిరత్వం పెరిగి, ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు విద్యుత్ అంతరా యాలు కూడా తగ్గుతాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఇంప్రూవ్‌మెంట్ డీటీఆర్ లు (Distribution Transformers) కూడా పెద్ద సంఖ్యలో ఫీల్డ్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో వీటి ఏర్పాటు వల్ల వోల్టేజ్ సమస్యలు తగ్గి,విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని వెల్లడించారు. అదేవిధంగా,జిల్లాలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి 33 కేవీ ఇంటర్‌లింక్ లైన్ల పనులు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు సీఎండీ తెలిపారు. ఈ లైన్లు పూర్తి అయితే ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలు అందుబాటులోకి వచ్చి,ఏదైనా లోపం వచ్చినా వినియోగ దారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఎంతో దోహదపడ తాయని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా, ఫిర్యాదులు, అత్యవసర సేవలు, లోపాల సమాచారం కోసం 1912కాల్ సెంటర్ సేవలను వినియోగించు కోవాలని కోరారు. వినియోగదారులకు తక్కువ వోల్టేజీ సమస్యలు లేకుండా, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు వీలుగా వట్టెంల సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు 5 MVA పీటీఆర్ ను సీఎండీ ప్రారంభించారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి, మల్యాల, జూలై 3 :** రైతులకు అండగా నిలిచేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసా నిధులు రూ.9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం పట్ల మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని సోనియాగాంధీ ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీఎం, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న జగిత్యాల ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 3 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుటుంబ సమేతంగా శుక్రవారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ స్థానాచారి కపిందర్ వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి శేష వస్త్రాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సునీల్, చంద్రశేఖర్, మాల్యాల సీఐ మాదాసు రాజ్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది.. నారుమడులు ఎండిపోతున్నాయి...

**-పట్టించుకోని విద్యుత్ సిబ్బంది...ఆందోళనలో అన్నదాతలు**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూలై 3 :** ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి నెలరోజులు దాటినా దాన్ని మరమ్మతు చేయాల్సిన విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత మూడు నెలలుగా ట్రాన్స్ఫార్మర్ ఇబ్బంది పెడుతున్న సిబ్బంది మాత్రం దాన్ని మార్చడంలో వివక్ష చూపుతున్నారు. వేరసి ట్రాన్స్ఫార్మర్ మీద ఆధారపడ్డ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గొల్లపల్లి మండలం చిలువకోడూరు గ్రామంలోని ఎస్ ఎస్ 17 నెంబర్ గల 100 కేవి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. అబ్బాపూర్ రోడ్డు కానుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మరమ్మత్తులు చేయడంలో విద్యుత్ అధికారులు విఫలమవుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన సమాచారం జేఎల్ఎం నుంచి డివిజనల్ అధికారి వరకు సమాచారం ఉంది. అయినా కూడా ఏ ఒక్కరు స్పందించడం లేదు. ట్రాన్స్ఫార్మర్ మీద ఆధారపడి ఉన్న రైతులు నార్లు పోసుకొని ఎండిపోయే స్థాయికి చేరుకున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ను మరమ్మతులు చేయాల్సిందిగా రైతుల కోరుతున్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి**
**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**



**చురకలు విలేకరి, మల్యాల, జూలై 3 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్)కార్యక్రమాన్ని పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు.శుక్రవారం మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచన లు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాల ను అందజేయాలని,ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా కొడిమ్యాల మండలంలోని శనివారం పేట గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ-సర్వే చేయడంలో చట్టం పరిధిలో ఉన్న సర్వే అండ్ బౌండీ యాక్ట్ 1923, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విధానాల గురించి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఏ.డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్,ఎంపిడివో, సంబంధిత సిబ్బంది, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ 2026 పై సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూలై 3 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) -2026 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారం నింపడంపై సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్కను ఏర్పాటు చేసినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ఓటర్లు తమ ఓటరు జాబితాలో నమోదైన వ్యక్తిగత వివరాలు, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్వో), బీఎల్వో సూపర్వైజర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్వో), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) వివరాలతో పాటు ఎన్యూమరేషన్ ఫారం నింపే విధానంపై ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టర్




కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కను లేదా హెల్ప్లైన్ నంబర్ 7989193131ను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్.-2026 ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు చురుకుగా పాల్గొని, తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైతే ఎన్యూమరేషన్ ఫారాన్ని సక్రమంగా నింపి సమర్పించాలని కలెక్టర్ కోరారు. ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా అధికారులు అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# ఖరీఫ్ సాగుకు... యూరియా యాప్ తిప్పలు

**-సన్నరకం వరి, మొక్కజొన్న వైపు మొగ్గు**
**-మొలకలతో సాగు మొదలైన వాన జాడలు లేకపోయే**
**-యూరియా యాప్‌తో రైతులకు తప్పని ఇబ్బందులు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూలై 3 :** తొలకరి జల్లుల పులకరింతతో ఈ ఖరీఫ్ సీజన్ సాగుకు రైతులు సిద్ధమావగ్గా మెట్ పల్లి మండలంలో ఈ ఖరీఫ్ సీజన్ కు సుమారు 29వేల ఏకారులు సాగు జరుగుతున్నట్లు ఈ ఖరీఫ్ కు ఎక్కువగా వరి,మొక్కజొన్న పంట సాగుకు రైతులు మొగ్గు చూపుతారని సంబంధిత అధికారులు తెలుపారు.వారం రోజుల నుంచి మేఘాల మబ్బులతో రుతుపవనాల ప్రభావంతో తేలికపాటు వర్షాలు మొదలవగా వరి నాట్ల కోసం పూర్తి స్థాయిలో వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. దానికి సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు లేకుండా రైతులకు అవసరం పడే ఎరువులు విత్తనాలు మందులను సిద్ధం చేసేందుకే చర్యలు పూర్తిచేశారు.

**సన్నరకం వరి,మొక్కజొన్న పంటలకు మొగ్గు...**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని పంటలు ఎంపిక చేసుకొని సాగు చేయాలనీ సంబంధిత అధికారులు రైతులకు అవగాహనా కల్పించినప్పటికీ ఎక్కువ మొత్తంలో వరి,మొక్కజొన్న పంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.గత సీజన్ లో దొడ్డు రకం వరి కొనుగులో ఎదురుకున్న ఇబ్బందులతో ప్రస్తుతం ప్రభుత్వం తెలిపినట్లుగా రైతులు ఈ సీజన్ లో సన్నరకం వరి నాట్లకు సిద్ధం అయ్యారు.కానీ ఒక్కసారిగా దొడ్డురకం నుంచి సన్నరకం వరికి మరడంతో ఈ వర్షలా ప్రభావంతో సన్నరకం వరి పంట సాగుకు ఎక్కువ చీడపీడ, దోమపోటు వంటి రోగాలు కారణంగా రైతులకు ఎరువుల,స్ప్రే లా ఖర్చులు అదనపు భారం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**యూరియా యాప్‌తో కష్టాలు...**

ప్రస్తుతం యూరియా యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయూసుకోవాలని ప్రభుత్వం అమలు చేసిన విధానం ఉండగా డిజిటల్ పరిజ్ఞానం లేని చదువుకొని రైతులు, గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్ ఫోన్లు లేకుండా బుకింగ్ వాటి విధానం తెలియని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.యూరియా బుకింగ్ చేయడానికి దానిపై అవగాహనా లేని రైతులు వేరొక్కరి పైన ఆధారపడల్సిన పరిస్థితి ఉంది.బుకింగ్ విధానంలో ఆధార్ ఓటీపీ తరువాత రైతు భూమినీ బట్టి యూరియా బుక్ అవగా కొంతమంది రైతుల భూమి పూర్తిగా కనిపించకపోడంతో అధికారుల చుట్టూ తీరుగాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ బుకింగ్ చేసుకున్న యూరియా విడతల వారీగా ఇవ్వడంతో పనులను పక్కన పెట్టి మళ్ళీ ఎప్పటిలాగే సొసైటీ,ఫర్టిలైజర్ వద్ద ఎదురుచూడాల్సి పరిస్థితి ఉందని అన్నదాతలు చెప్పుకాస్తున్నారు.

**యూరియా యాప్ ను తొలగించాలి...**

**మారు జనార్దన్ రెడ్డి, రైతు....**

యూరియా యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.యాప్ గురించి డిజిటల్ పరిజ్ఞానం లేని ప్రజలకు తెలియకపోవడం 5 ఎకరాలు ఉన్న రైతులకి మూడు విడతల వారీగా ఒక్కో పేజ్ కి 15 రోజుల వ్యవధి కాలంలో యూరియా అందజేయడం సమంజసం కాదనీ మరియు యూరియా మండల కేంద్రాల నుండి తెచ్చుకోవడం వలన ప్రతి రైతుపై 50 రూపాయల అదనపు భారం పడుతుంది. యూరియా యాప్ ను తొలగించి గతంలో మాదిరిగా సొసైటీల ద్వారా యూరియా సప్లై చేయాలి.రాష్ట్రంలోని ప్రతి రైతు సన్న వడ్లు మాత్రమే పండించాలని మొత్తం సన్నబడ్లు పండించడం వల్ల దోమపోటు గాని ఇతర చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటుంది.కావున విడతల వారీగా 50శాతం దొడ్డురకం 50శాతం సన్న రకం కొంటామని చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విజ్జన్న,శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 3 :** కమాన్‌పూర్ మండల పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సోదరుడు స్వర్గీయ చంద్రశేఖర్ కుమార్తె వివాహ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ విప్ విజయ రమణారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. శుక్రవారం రోజున ఎన్ టి పి సి ఎస్ ఎస్ గార్డెన్స్ లో వివాహం జరగగా వీరు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నువ్వు వేడుకల్లో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, తోపాటు మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, నాయకులు పిడుగు శంకర్, వడ్లకొండ మల్లయ్య, మల్యాల మహేష్, మల్యాల నరేష్, కొత్తపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసు నమోదు

**-సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలిస్తున్న పోలీసులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 03 :** ఎల్లారెడ్డి పేట మండలం అల్మాస్ పూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి మల్లన్న గుడిలో ఎవరో గుర్తుతెలియని దొంగలు శుక్రవారం తాళం పగలగొట్టి పూస్తే, మట్టెలు హుండీలోని డబ్బులు ఎత్తుకెళ్లారని అల్మాస్పూర్ గ్రామానికి చెందిన సోనవేని రాజయ్య యాదవ్ అను అతను ఇచ్చిన దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.సిసి ఫుటేజులను పరిశీలిస్తున్నామని త్వరలో పట్టుకుంటామన్నారు.